మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట

## భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### నాగర్‌కర్నూల్‌జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్,ఆగస్టు 4 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్‌లో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆగస్టు 8 నుండి ద్విసప్తాహం పాటు నిర్వహించనున్న కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఆగస్టు 8 నుండి ప్రారంభం కానున్న స్వతంత్ర భారత వజ్రోత్సవాలు రోజుకో కార్యక్రమం చొప్పున ఆగస్టు 22 వరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి పథకాల పంపిణీ, సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం, ఫ్రీడమ్ రన్, ముగ్గుల పోటీలు వంటివి నిర్వహించేందుకు అధికారులకు బాధ్యతలు అప్పగించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ భవనాలకు విద్యుత్ దీపాలంకరణ చేయించాలని, ఈ ద్విసప్తాహం జిల్లాలో పండగ వాతావరణం కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

## లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ..!!

### 77మందికి రు.32లక్షల59వేల900 అందజేత..



**భూత్పూర్, ఆగస్టు4, ప్రభాతవార్త :**దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 77మంది లబ్ధిదారులకు రూ. 32లక్షల 59వేల 900ల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం తన స్వగ్రామం భూత్పూర్ మండలంలోని అన్నాసాగర్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు.దేశంలోని ఏ రాష్ట్రప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధిస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయండి..

### విద్యాశాఖ మంత్రి కి వినతిపత్రం అందజేత



**జల్లాఘనపురం,ఆగస్టు 04 ప్రభాతవార్త:** మండల పరిధిలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించవలసి వస్తుందని మండల కేంద్రానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని గురువారం టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మినివాస్ విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్లాఘనపురం మండలంలోని విద్యార్థులకు అందుబాటులో డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇంటర్ చదువుతోనే విద్యను ముగిస్తూ ఉన్నత విద్యావంతులు కాలేక అవస్థ పడుతున్నారని అన్నారు . డిగ్రీ చదవాలనుకునే విద్యార్థులు సుమారు 50 కిలో మీటర్లు ప్రయాణం చేస్తూ మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లా కేంద్రాలకు తరలి వెళ్తున్నారని గుర్తు చేశారు . విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెంటనే సమస్యను పరిష్కరిస్తూ మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు . విద్యార్థుల చదువులు అంతంతమాత్రమే సాగుతూ బస్సుల్లో ప్రయాణం చేయలేక విద్యార్థినిలు చదువులకు స్వస్థి పలుకుతున్నారని అన్నారు . గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కళగానే మారుతుందని అన్నారు . గతంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థల సేకరణ చేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు పేర్కొని డిగ్రీ కళాశాల ఏర్పాటును పట్టించుకోవడం లేదని ఆరోపించారు . మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, దొంతికుంట తాండాలో ఆదర్శ కళాశాల ఉన్న డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యను దూరం చేస్తున్నారని తెలిపారు . రాబోయే రోజుల్లో మండల పరిధిలోని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు . కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు యాదగిరి, జిల్లా నాయకులు కుమార్, రవీంద్రనాథ్, శివ, తదితరులు పాల్గొన్నారు .

## తొలిమెట్టుకు ఉపాధ్యాయులు కృషిచేయాలి..!!

### జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ పిలుపు..



**భూత్పూర్,ఆగస్టు4,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు గణిత అభ్యసన ప్రక్రియ(ఎఫ్ఎల్ఎన్)కు ఉపాధ్యాయులు సహకరించి విజయానికి కృషిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మౌళిక గణిత అభ్యసన ప్రక్రియను చేపట్టేందుకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో చేపట్టిన ఎఫ్ఎల్ఎన్ ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు గడిచిన వారం రోజులుగా భూత్పూర్ మండల కేంద్రంలో జరుగుతున్నాయి. మండలంలోని ప్రభుత్వం పాఠశాలల్లో పనిచేస్తున్న దాదాపు 108మంది ఉపాధ్యాయులను మూడు బ్యాచులుగా విభజించి వారికి మూడు విడతలుగా శిక్షణనిస్తున్నారు. ఈ కార్యక్రమాలను మండల విద్యాధికారి నాగయ్య పర్యవేక్షిస్తున్నారు.నోడల్ అధికారిణిగా జెడ్పీ హెచ్ఎం సంగీత వ్యవహరిస్తున్నారు. రిసోర్స్ పర్సన్‌గా రవిచంచల నియమితులయ్యారు. తొలిబ్యాచి మండల వనరుల కేంద్రంలో నిర్వహించగా,రెండో బ్యాచి ఉపాధ్యాయులకు గురువారం మండల కేంద్రంలోని న్యూ ఎరా టాలెంట్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ పాల్గొని శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్‌కు సంబంధించి ప్రతిపాఠశాలలో సమయసారిణి రూపొందించుకుని తరగతులను విభజించి కృత్యాధారా పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్యతో పాటు నోడల్ అధికారిణి సంగీత, రిసోర్స్ పర్సన్ రవిచంచల, ఎంఆర్‌పిలు ఇక్రమ్, ఠాగూర్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి రూ. కోటి మంజూరు

### -నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



**కోయిల్‌కొండ,ఆగస్టు 04 ప్రభాతవార్త :** నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కోయిల్‌కొండ మండలంలోని ఆది ఆంజనేయస్వామి దేవాలయానికి రూ. 50 లక్షలు, మండలంలోని మోదిపూర్ గ్రామ ఆంజనేయస్వామి దేవాలయానికి రూ. 50 లక్షలు మంజూరు చేయించారని కోయిల్‌కొండ సర్పంచ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కృషి చేయడం జరుగుతుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి మండల టిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు రవిందర్‌రెడ్డి, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి , జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు భీంరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు పి. లక్ష్మినారాయణగౌడ్, కె. రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం...

### -మండలంలో కొనసాగిన బీజేపీ భరోసా యాత్ర... -ముఖ్య అతిథిగా పాల్గొన్న బాబుమోహన్



**వెల్దండ,ఆగస్టు04, ప్రభాతవార్త:**టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలంతా ఏకమై ప్రభుత్వాన్ని గద్దె దించుదామని మాజీ మంత్రి బాబుమోహన్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని పల్లె ఘోస, బీజేపీ భరోసా యాత్ర గురువారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర వద్ద ఆచారితో కలిసి బీజేపీ పార్టీ జెండావిష్కరణ గావించి బుడ్డోనిపల్లి, పోతేపల్లి, భైరాపూర్, అజిలాపూర్ గ్రామాల్లో జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారితో కలిసి బాబుమోహన్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ వెంట మహిళా కూలీలు, రైతులతో కలిసి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాబుమోహన్ మాట్లాడుతూ టీఆర్వ్ ప్రభుత్వం మోసపూరిత పాలన కొనసాగిస్తుందని, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో అవినీతి పెరిగిపోయిందని, డబుల్ బెడ్‌రూం, రుణమాఫీ, నిరుద్యోగ భృతి వంటి అనేకమైన హామీలను నేరవేర్చడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, జంగయ్యయాదవ్, వరప్రసాద్‌రెడ్డి, యాదగిరి, రాములు, శ్రీనివాసాచారి, పాండురంగాచారి, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణుగౌడ్, అంజన్‌కుమార్, శ్రీశైలం ముదిరాజ్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు..

**నిండిన చేరువులు, కుంటలు**
**ప్రమాధకరమంగా ప్రవహిస్తున్న వాగులు వంకలు**
**తడిసిన ఇండ్లు, కూలుతున్న పాత ఇండ్లు**
**వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు**





వర్నెవాగులో కొట్టుకుపోయిన రోడ్డు

**మహబూబ్‌నగర్,ఆగస్టు,4,ప్రభాతవార్త:**బంగాళకాతంలో ఏర్పాడిన ఏర్పాడిన అల్పపీడనం కారణంగా జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షలు కురుస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలకు ప్రధాన వాగులు వంకలు ఏరులై ప్రవహిస్తున్నాయి.వాగుల పరిసర గ్రామాల ప్రజలు భయంకర పరిస్థితులను ఎదురుకుంటున్నారు.వర్షాలకు తడిసిన ఇండ్లు పలు నివాసాలు నేలమట్టం అవుతున్నాయి. గత పదేళ్ల కాలంలో ఈ ఏడాది కురుస్తున్న వర్షాలు ప్రజలను అతాలకుతం చేస్తున్నాయి. వర్షల కారణంగా ప్రభుత్వం పాఠశాలలకు సెలవులను ప్రకటించిన సందర్భాలున్నాయి. ఇప్పటికే జిల్లాలోని చేరువులకు వర్షపు నీరు చేరుకుని నిండుకున్నాయి. కొన్ని గ్రామాలలోని చెరువులు ఇప్పటికే అలుగులు పారి ఇతర గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు కల్గిస్తున్నాయి.వాతవరణశాఖ అంచనాలకు మించి వర్షం కురిసినట్లు సమాచారం.మొదట్లో సాధరణం కన్న తక్కువ స్థాయిలో వర్షాలు కుర్వడంతో రైతులు తీవ్ర అసంతృప్తికి గురైయ్యారు. ఈ ఏడాది పంటల సాగు మాత్రం ఆశజనకంగా ఉండదని అనుకునే సమయంలో జూన్ రెండవ వారం నుంచి వర్షాల ప్రభావం పెరుగుతూ వచ్చింది.అప్పటి నుంచి క్రమేనా వర్షపాతం పేరుగుతూ వచ్చింది. రైతులు పంటల సాగుపై దృష్టి కేంద్రీకరించి సాగులో నిమగ్నమైయ్యారు.పట్టణాలలో వర్షపు నీటితో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.ముఖ్యంగా పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు ప్రతి రోజు కురుస్తున్న వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మహబూబ్‌నగర్ పట్టణంలోని రామయ్యబౌళి,శివశక్తినగర్, బాలాజీనగర్, బాలకిష్టరెడ్డి కాలనీ,భగీరథ కాలని ప్రజలు వర్షపు నీటీవల్ల అవస్తలు పడుతున్నారు.అప్పుడే కురిన తిరిగి కురుస్తున్న వర్షాలతో నీరు ఇండ్లల్లోకి చేరుకుంటున్నాయి.రోడ్లన్ని జలమయం అవుతున్నాయి.పట్టణంలోని కొన్ని రోడ్లు పూర్తిగా వాగులను తలపిస్తున్నాయి.వర్షపు నీరు ఎక్కువగా రోడ్లపై పారడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.రోడ్ల పక్కన ఏర్పాడ గుంతలలో నీరు నిల్వడంతో పట్టణంలో దోమాల బెడదా కూడా పెరిగింది. వీటి ప్రభావంతో ప్రజలు దోమాల దాడితో అనారోగ్యం పాలవుతున్నారు.గురువారం మహబూబగ్ జిల్లా వ్యాప్తంగా 10.8 మిల్లి మీటర్ల వర్ష పాతం నమోదు అయినట్లు వాతవరణశాఖ అధికారులు తెలిపారు.అత్యదికంగా చిన్నచింతకుంట మండలంలో 24.0 అత్యల్పంగా హన్వాడ మండలంలో 0.5 మిల్లిమీటర్లు నమోదు అయింది. గండీడ్ మండలం1.0 వర్షం కురిసింది. కొయిలకొండ 14.0,మహబూబ్నగర్ రూరల్‌లో 4.0,దేవరకద్రలో 22.5, అడ్డాకులలో18.8,మూసాపేటలో 8.3,భూత్పూర్‌లో 3.2, మహబూబ్‌నగర్ అర్బన్‌లో 12.3, నవాబుపేటలో 14.2, రాజాపూర్‌లో 12.0,జడ్చర్లలో19.5, మిడ్జిలలో 8.0,మహమ్మదాబాద్‌లో 2.0 మిల్లీ మిట్లర్ల వర్షపాతం కురిసింది.రాగల మరో మూడు రోజుల పాటు వర్షాలు కురువనున్నాయని వాతవరణశాఖ ప్రకటించింది. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. మండల స్థాయి అధికారులు ప్రజలను చైతన్య పరచాలని అదేశాలు జారీ చేశారు. కూలాడానికి సిద్దంగా ఉన్న ఇండల్లను గుర్తించి వాటిలో నవాసముందే వారిని సురక్షిత ప్రాంతాలు,ఏర్పాటు చేసి శిభిరాకులకు తరలించాలని అంటున్నారు. కురుస్తున్న వర్షల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన భద్యత అందరి మీద ఉందని గ్రహించాలి.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకూడదు..

### - మహబూబ్‌నగర్ జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 04 ప్రభాతవార్త :**విద్యుత్ ఓవర్ లోడ్‌ను అధిగమించేందుకు జిల్లాకు అవసరమైన వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ మెటీరియల్‌ను ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర విద్యుత్ సిఎండికి లేఖ రాయాలని జిల్లా పరిషత్ 7వ స్థాయి సంఘం తీర్మాణించింది. గురువారం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకంరెడ్డి అధ్యక్షతన తన చాంబర్‌లో నిర్వహించిన 7వ స్థాయి సంఘం (నిర్మాణ పనుల సంఘం)లో ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల కొరత కారణంగా విద్యుత్ సరఫరాలో, అంతరాయం ఉండకూడదని, రైతులకు సకాలంలో మోటార్లు ఆన్ చేసుకునేందుకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ మెటీరియల్ కొరతను తీర్చే విషయమై రాష్ట్ర సిఎండికి లేఖ పంపాలని తీర్మాణించింది. ఈ విషయంపై జడ్పీటిసిలు కోరగా ఈ మేరకు తీర్మాణం చేశారు. సిసికుంట మండలంలో మిషన్ భగీరథ ద్వారా 13 గ్రామాలకు అందిస్తున్న తాగునీటి విషయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగటం వల్ల తాగునీరు సరిగా సరఫరా కావటం లేదని, ఇందుకు అవసరమైన ఆటోమెటిక్ స్టెబిలైజర్ ఏర్పాటు విషయమై వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ చెప్పారు. గండీడ్, మహ్మదాబాద్ మండలాల్లోని 14 గ్రామాలకు రెండు గ్రిడ్ ట్యాంకులు మాత్రమే ఉన్నందున మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఆలస్యం అవుతున్నదని, దీన్ని పరిష్కరించాలని జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. నవాబ్‌పేట జడ్పీటిసి రవిందర్‌రెడ్డి, విద్యుత్ ఎస్ఈ ఎస్ఆర్ మూర్తి, మిషన్ భగీరథ ఈఈ పుల్లారెడ్డి, గ్రిడ్ ఈఈ వెంకట్‌రెడ్డి, ఇరిగేషన్ డిఈ రమేష్, ఆర్అండ్‌బి ఎస్ఈ నరసింహ, పంచాయతీరాజ్ ఈఈ నరెందర్‌రెడ్డి ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

## దోమలపై సమరం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలి

### మహబూబ్‌నగర్‌జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 04 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు, దోమలపై సమరం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. గురువారం ఆయన మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో శానిటేషన్‌తో పాటు, దోమల నివారణకు చేపట్టిన కార్యక్రమాలను తనిఖీ చేశారు. అంతేకాక హరితహారం కింద నాటిన మొక్కలను, రహదారి ప్లాంటేషన్‌ను తనిఖీ చేశారు. వెంకటేశ్వర కాలనీ, పద్మావతి కాలనీ, బికె రెడ్డికాలనీ, భగీరథ కాలనీలలో జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. అంతేకాక రామయ్యబౌలి, బివన్ రెడ్డి కాలనీలలో మురుగునీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం నిమిత్తమై ఓపెన్ కెనాల్ అలైన్మెంట్ కోసం పరిశీలించారు. మహబూబ్‌నగర్ - భూత్పూర్ రహదారిపై భగీరథ కాలనీ వద్ద రహదారి ప్లాంటేషన్‌ను తనిఖీ చేశారు. ఆయా మున్సిపల్ వార్డులలోని వార్డు అధికారులు ఖాళీ స్థలాల యజమానులు చెత్తను ఎప్పటికప్పుడే శుభ్రం చేసే విధంగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యుత్ తీగలకు ఇబ్బంది కలిగించే చెట్ల కొమ్మలను తొలగించిన తర్వాత తక్షణమే వాటిని తీసివేసే విధంగా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.



04ఎంబిఎన్ఆర్ 18: వివిధ వార్డులలో శానిటేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

## కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రైతులకు మేలు..

- **సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**
- **జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ**
- **గ్రామాలలో నాలుగోరోజు సాగిన రైతు రచ్చబండ**

**లింగాల, ఆగస్టు 04 ప్రభాతవార్త :** పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రైతులకు మేలు చేకూరిందని ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పట్టించుకోవడంలో ఘోరంగా విఫలమయ్యాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. రైతు రచ్చబండ కార్యక్రమం వరుసగా నాలుగోరోజు గురువారం అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్, చెన్నంపల్లి గ్రామాలలో సాగింది. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ రైతు డిక్లరేషన్‌పై అవగాహన కల్పించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు డిక్లరేషన్ అమలుపరుస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. రైతులకు ఒకేదఫా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో వ్యవసాయం రైతులకు భారంగా మారిందని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లింగమ్మ, వైస్ ఎంపిపి నారాయణగౌడ్, పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రాథోడ్, పూజారి వెంకటయ్య, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, కో ఆప్షన్ మెంబర్ షఫి, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, శ్రీశైలం, మాజీ సర్పంచ్ మల్లయ్య, సురెందర్‌రావు, రవిందర్, శశిధర్, మల్లయ్య, వెంకటయ్యగౌడ్, అంజి, నాయక్, అంజి, మురళి, ఎంపిటిసి లింగస్వామి, నాయకులు కావేటి తరుణ్, రతన్, రాంబాబు, గోపాల్, దస్తగిరి, బుడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు రచ్చబండలో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

## పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి,ఆగస్టు04,ప్రభాతవార్త:**పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. వెల్దండ మండలం పోతేపల్లికి చెందిన సల్మాకు మంజూరైన రూ.1లక్ష, కల్వకుర్తి పట్టణానికి చెందిన కోటయ్యకు మంజూరైన రూ.90వేలు, కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన హర్యకు మంజూరైన రూ.1లక్ష, చరికొండ గ్రామానికి చెందిన వర్మకు మంజూరైన రూ.32వేలు, జయమ్మకు మంజూరైన రూ.30వేలు, ఉమామహేశ్వరికి మంజూరైన రూ.20వేలు, సునితకు మంజూరైన రూ.19వేలు, లక్ష్మికి మంజూరైన రూ.14వేల చొప్పున బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## దళితులకు 18% రిజర్వేషన్ కల్పించాలి..

### మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి

**వనపర్తిటౌన్,ఆగష్టు04 ప్రభాతవార్త:**గురవారం వనపర్తి జిల్లా కేంద్రంలో దళితులపై దాడికి నిరసనగా వర్షాకాలం పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశం రిలే దీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎమ్మార్పీఎస్ పిలువు మేరకు వనపర్తి జిల్లాలో కూడా నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి డా.జి.చిన్నారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం హామి ఇచ్చిన మేరకు దళితులకు రిజర్వేషన్ కల్పించాలని నేడు దళితులు రాష్ట్ర జనాభాలో 18% కలిగి ఉన్నారు కావున వారికి 18% బేషరుతుగా రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంట్‌లో రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు సమస్యను పరిష్కరించి దళితుల లోపల ఐక్యత తీసుకొచ్చి వర్గీకరణ చేపట్టాలన్నారు.ఎస్టీలకు కూడా 12% రిజర్వేషన్ టీఆర్ఎస్ ప్రభుత్వం హామి మేరకు వెంటనే అమలు చేయాలని దళితులపై దాడులను ఖండిస్తూ వారికి రక్షణ కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళితుల యొక్క వర్గీకరణ సమస్యను రిజర్వేషన్ శాతాన్ని వెంటనే అమలు పరుస్తామని ఆయన తెలిపారు . ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మాట్లాడుతూ ఈ రిలే నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ అధిష్టానం మద్దతు తెలుపుతుందని అన్నారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి తిరుపతయ్య, మత్స్యకార జిల్లా చైర్మెన్ యాదగిరి, వనపర్తి పట్టణ నాయకులు చెర్ల జనార్దన్, భాస్కర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజేష్, గంధం లక్ష్మయ్య, మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కాటేపాగ హుస్సేన్, మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రాములు, మాదిగ దళిత బహుజన అణగారిన కులాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్, ఎస్సీ ఉపకులాల ఉమ్మడి అధ్యక్షుడు బాలరాజు, మాదిగ గంధం సుమన్, తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి వీరేష్, బుడగ జంగాల హక్కుల యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ మిద్దె నగేష్, మాదిగ కళాకారుల సంఘం ఏడేపల్లి శివకుమార్, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యమ్రంలో పాల్గొన్న మాజీమంత్రి చిన్నారెడ్డి

## కేవీపీఎస్ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్ విడుదల..

**అమరచింత,ఆగష్టు 04 ప్రభాతవార్త:** ఆగష్టులో త దీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అమరచింతలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర గురు వారం విడుదల చేశారు . ఈ సందర్భంగా కేవీపీఎ స్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌ఈ శ్యాంసుందర్, కేవీపీ ఎస్ అమరచింత మండల కార్యదర్శి ఎస్.విజయ్ లు మాట్లాడుతూ 1998 అక్టోబర్2న ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ లో కేవీపీఎస్ ఆవిర్భవించిందని . భారత



రాజ్యాంగం రిజర్వేషన్లు ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ చట్టం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రైవే ట్ రంగంలో రిజర్వేషన్ల కోసం కార్పోరేట్ విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు వర్తింపజేయాలని తదితర స మస్యల కొరకు కేవీపీఎస్ నిరంతరంగా పోరాడుతుందని ఆయన వివరించారు . దళిత బంధు పథ కం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.10లక్షలు నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు . దళితుల ఇళ్లకు వాడే కరెంట్ 101యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని తదితర సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ఇవ్వబోతున్నదని వివరించారు . కార్యక్రమంలో బాలరాజు, సూర్యప్రకాశ్, రవి, సురేందర్, రంజిత్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు .

## వీఆర్ఏలు డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం..

**అమరచింత,ఆగష్టు04 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభు త్వం వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని డి మాండ్ చేస్తూ గురువారం మండల తహసిల్దార్ కా ర్యాలయం నుండి బస్టాండ్ బిఆర్.అంబేద్కర్ విగ్ర హం వరకు ర్యాలీ నిర్వహించారు . అనంతరం డా.బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా వీఆ ర్ఏల డిమాండ్‌లను ఒప్పుకోవాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లా డుతూ 11రోజులుగా సమ్మెచేస్తున్న రాష్ట్ర ప్రభు



త్వం స్పందిచకపోవడం బాధాకరమని ఇప్పటికైన ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏ లకు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో వీఆర్ఏ లు మహిమూద్, మునిస్వామి, నారీ, రవికుమార్, గాయిత్రి, శ్రీను, వెంకటన్న, అర్జున్, కుమార్, విష్ణు, శాంతన్న, హన్మంతు, ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు .

## ముమ్మరంగా కొనసాగుతున్న మొహర్రం వేడుకలు

**- పీర్లమజీద్ వద్ద భక్తుల సందడి - ఉత్సాహంగా అలైబలై**

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 04 ప్రభాతవార్త:** దేవ రకద్ర మండలంలో మొహర్రం వేడుకలు ముమ్మ రంగా కొనసాగుతున్నాయి. దీంతో పీర్లమజీద్ వద్ద భక్తుల సందడి కనిసిపిస్తుంది. ప్రతిఏడాది మండ లం లో మొహర్రం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ మొహర్రం వేడుకలకు మండలంలోని ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.గత నెల 31 నుండి మొహర్రం వేడుకలు ప్రారంభమయ్యాయి. మండలంలోని కౌకుంట్ల,గోప



న్‌పల్లి,పెద్దరాజమూర్,చౌదర్‌పల్లి,జీన్గరాల,గద్దెగూడెం,దోకూర్ గ్రామాలలో మొహర్రం వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. దాదాపు వారం రోజుల పాటు ఆయా గ్రామాలలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి రోజు అలై,బలై అడటంతో పాటు పలు ఆధ్యాత్మిక కార్య క్రమాలను పీర్ల చావిడీల వద్ద నిర్వహిస్తారు. వేడుకల సందర్బంగా ఆయా గ్రామాలలోని పీర్ల మజీ దులను రకరకాల విధ్యుత్‌బల్బులతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. పీర్లను వివిధ రకాల వెండీ ఆభరణాలతో ముస్తాబు చేశారు. ఈ సందర్బంగా మొక్కుబడి గల భక్తులు పీర్లకు దట్టీలు కప్పి ఫాతెహాలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రతి రోజి పీర్ల మసీదుల వద్ద సందడి కనిపిస్తుంది.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

**రాజాపూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో బుడగజం గం భీమయ్య (75) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని టిఆర్ఎస్ పార్టీ యు వనేత చించోడ్ అభిమన్యురెడ్డి తెలిసిన వెంటనే బా ధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రక టించి, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని యువసేన నాయకుల ద్వారా అం దించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, అభి మన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణగౌ



డ్, ఇస్తారయ్య, చంద్రయ్య, పోలిపల్లి నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, కావలి రాజు, ఎల్లయ్య, టిఆం ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి..

**-తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**రాజాపూర్,ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబి తాలో చేర్చుట కొరకై గురువారం తహసిల్దార్ కా ర్యాలయం ఎదుట బోయ కులస్తులు ధర్నా నిర్వ హించారు. అనంతరం తహసిల్దార్ శంకర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బో య కులస్తుల గ్రామ అధ్యక్షులు బోయపెద్ద కురుమ య్య, మండల అధ్యక్షులు దస్తగిరి, రాము చింతల



రాజు, కురుమూర్తి, శ్రీశైలం, కురుమయ్య, శివకు మార్, శ్రీహరి, మల్లేష్, కురుమయ్య, శ్రీహరి పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ధర్నా..

**జల్లాఘనపురం,ఆగష్టు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వాల్మీకి బోయలు బస్టాండ్ ఆవరణ నుండి తహసిల్దార్ కార్యలయం వరకు గురువారం ర్యాలీగా వెల్లి ధర్నా కార్యక్రమం చేపట్టారు . వాల్మీ కి సంఘం అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ వాల్మీ కి బోయలు ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.డా.చల్లప్ప కమిషన్ ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వాల్మీకి కులస్థు లను ఎస్టీ జాబితాలోకి తేవాలని అన్నారు . కుల



వృత్తి లేని కులం అని వాల్మీకి బోయలు అని గుర్తు చేశారు . విద్య, ఆర్థిక రంగాలలో వెనుకబడిన కులం వాల్మీకీలదేనని అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు వాల్మీకులను ఎస్టీ జాబి తాలో చేర్చి ఎస్టీ రిజర్వేషన్‌ను 10%నికి పెంచాలన్నారు . అనంతరం తహసిల్దార్ భానుప్రకాష్ కు వాల్మీకి సోదరులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం ప్రధాన కార్యదర్శి కుమార్, వెంకటయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు .

## పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి..

**అమరచింత,ఆగష్టు 04 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఇళ్లు లేని పేదప్రజలకు ప ట్టాలిచ్చి 25 ఏళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు ప్లాట్లు ఇవ్వలేదని తక్షణమే పట్టాలిచ్చిన వారికి ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం దుంపా యికుంటలో సర్వే నెంబర్ 586, 587 లలో 14 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఆందోళన చేశారు . ఈ




సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.అజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఇండ్లు లేని పేదప్రజలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పిన ఇప్పటి వరకు ఇండ్లు నిర్మించడం లేదని ఆయన విమర్శించారు . అమరచింత పట్టణానికి చెందిన పేదలకు పట్టాలిచ్చి 25 ఏండ్లు గడుస్తున్న ఇప్పటి వరకు స్థలం చూపడం లేదని తోణమే పట్టాలు ఇచ్చిన వారికి ప్లాట్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో బాలరాజు, సూర్యప్రకాష్, రాజేష్, రవి, సురేందర్, రంజిత్, అరుణ్, పాల్గొన్నారు .

## పాపన్నగౌడ్ జయంతి అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం

**మక్తల్,ఆగస్టు 4 ప్రభాతవార్త :** సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఈనెల 8న అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు గాను రూ. 10 లక్షలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని బిజ్వార్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సామాన్యమైన కుటుంబంలో జన్మించి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరయోధుడు సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ అని ఈ సందర్బంగా గౌడ కులస్తులు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయ సాధనలో నడవడానికి గౌడ కులస్తులంతా సిద్దంగా ఉన్నారని ఈ సందర్బంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో పి. నాగేష్‌గౌడ్, పి. శ్రీనివాస్‌గౌడ్, పి. నారాయణగౌడ్, బాలకిషన్ గౌడ్, నాగేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వాసవిమాత వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**-ఘనంగా కళశాల పూజ - వట్టివేర్ల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 04 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొలువుదీరిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగా వైబవంగా ముగిసాయి. ఈ నెల 2న అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్బంగా అమ్మవారి సన్నిదిలో ప్రతిరోజు అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. సాంప్రదాయ రీతిలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలలో స్థానిక ఆర్యవైశ్యులు పాల్గొని భక్తిపారవశ్యంతో పులకించిపోయారు.

**ఘనంగా కళశాల పూజ..**

అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల బాగంగా చివరి రోజు గురువారం కళశాల పూజ పవిత్ర కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. ఈ సందర్బంగా దైవనామాన్ని స్మరిస్తూ భక్తులు కళశాలను తీసుకొని డ్రెస్‌కోడ్‌తో దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు చేశారు. అలాగే అమ్మవారి ప్రధాన మూర్తికి అష్టోత్తర శతఘటాభిషేకం,అమ్మవాకిరి అలంకరణ,కుంకుమార్చన, మహా మంగళహారతి,తీర్థప్రసాద పంపిణి,అల్పాహారం,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్బంగా అమ్మవారిని రకరకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.



వాసవిమాత ఆలయంలో కళశాలతో ప్రతిక్షణలు నిర్వహిస్తున్న భక్తులు



వాసవిమాత ఆలయంలో కుంకుమార్చన పూజలు మహిళా భక్తులు

**వట్టివేర్ల అలంకరణలో అమ్మవారు**

వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల చివరి రోజు గురువారం వట్టివేర్ల అలంకరణలో వాసవిమాత అమ్మవారు భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమ హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్తానంలో వాసవిమాత అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

## బండరావిపాకుల ముంపు బాధితులను ఆదుకోవాలి..

**రేవల్లి,ఆగష్టు 04 ప్రభాతవార్త:** ఏదుల రిజర్వేయర్‌లో గత 7 సంవ త్సరాల కిందట బండరాయిపాకుల చిరచర ఆస్తులను పోగొట్టుకొని ఇప్పటివరకు చాలా మంది ఇలాంటి నష్టపరిహారం పొందలేదు అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోవడం వల్ల గత నెల 18 నుండి 11 రోజులపాటు నిరహార దీక్షలు చేయడం వల్ల ప్రభుత్వ యంత్రాగం జిల్లా అదనపు వేణుగోపాల్ ఇతర ఉన్నత అధి కారులు ప్రజాప్రతినిధులు శిబిరం దగ్గరికి వచ్చి సమస్యలు అన్నింటిని నెల లోపల పరిష్కరిస్తామని హామి ఇవ్వగా వీరమించుకోవడం జరిగిం దని గొర్రెల కాపరుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ జి.దేవేందర్ నిర్వాసితుల పోరాట సమితి కన్వీనర్ గోపాల వెంకటయ్య నాయకులు సలేశ్వరం, జి.రాములు, శివయ్య, తదితరులు కలిసి తహసిల్దార్ బండరాయిపాకుల గ్రామంలో సమస్యలపై సేకరించిన దరఖాస్తులను గురువారం ఇవ్వడం జరిగింది



ఎమ్మార్వో కు వినతిపత్రం అందిస్తు దృశ్యం

. అదనపు కలెక్టర్ తహసిల్దార్ ఇచ్చిన హామీలు గడువులోపల సమస్యలు పరిష్కరించాలని తమ దృష్టికి తీసుకోపోతే వెంటనే ఛ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి అం దరికి నష్టపరిహారం ఇచ్చి సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లు దేదేందర్ పేర్కొన్నారు . సమస్యలు శాంక్షన్ అయ్యి గుడ్‌విల్, ప్లాట్లు రాని అర్హత కలిగిన దరఖాస్తులు 173 మంది ఇచ్చారని, మరో 62 మంది ఎస్సీ నుండి డిగ్రీ, పీజీ దాకా విద్యార్హతలు కలిగిన వాళ్లందరు ఉద్యోగ అవకాశలకు దరఖాస్తులు ఇచ్చారని పేర్కొన్నారు . చిన్నపిల్లలు అందరికి పునారావస చట్ట ప్రకారం చిన్న పిల్లల బెనిఫిట్స్ ఇవ్వాలని 230 మంది దరఖాస్తులు పెట్లుకున్నారన్నారు . ఎలాంటి శిరచ్చేర ఆస్తులు లేనటువంటి 16 మంది దరఖాస్తు పెట్టుకోవడం జరిగిందని, ఇవన్నీ కూడా అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, చిన్నపిల్లల దరఖాస్తులన్నీ ఆర్డీఓ కు ఇవ్వడం జరుగుతుంది . పునరావస చట్టం ప్రకారం గ్రామ ప్రజలందరికి ఆయా స్థాయిలలో పరిహారం అందించేదానికి కృషి చేయడం జరుగు తుందనీ సీపీఎం జిల్లా నాయకులు జి.దేవేందర్, నిర్వాసిత పోరాట కమిటీ కన్వీనర్ గోపాల్, వెంకటయ్య, గ్రామ పెద్దలు, జి.సలేశ్వరం, జి.రాములు, శివయ్య, తదితరులు పేర్కొన్నారు .

## వసతి గృహాల్లో విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం చక్కటి భోజనాన్ని అందించాలి

**- జిల్లా బిసి వెల్ఫేర్ సంక్షేమ-శాఖ అధికారి అనిల్ ప్రకాష్**

**నాగర్‌కర్నూల్,ఆగష్టు 4 ప్రభాతవార్త :** వసతి గృహాల్లో విద్యార్థులకు చక్కటి భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు వసతి గృహాల అధికారులు కార్యాచరణ దీక్షతో పనిచేయాలని జిల్లా వెనుకబ డిన తరగతుల సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్ ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని 28 వెనుకబడిన తరగతుల సం క్షేమశాఖ వసతి గృహాలకు 23 లక్షల రూపాయల వ్యయంతో 23 రకాల వస్తువులను ఆయా వసతి గృహాల వార్డెన్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలకు అవసరమై అం దించిన 23 రకాల వస్తువులను విద్యార్థులకు సద్వినియోగంలోకి తీసు కురావాలని ఆదేశించారు. జిల్లాలో 20 వసతి గృహాల్లో మూడో తరగ తి నుండి పదవ తరగతి వరకు 1,497 మంది విద్యార్థులు చదువు తున్నారని, 8 వసతి గృహాల్లో ఇంటర్నెట్ నుండి డిగ్రీ వరకు చదువు



వసతి గృహానికి అవసరమైన సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

తున్న 296 మంది విద్యార్థుల అవసరాల వినియోగానికి అవసరమైన బోగాండ్లు, వాటర్ ఫిల్టర్, స్టౌలు, మిక్సర్, కుర్చీలు వంట మనుషులు వంట చేసేటప్పుడు ఉపయోగించే అప్రాన్, బ్లౌజులు, హెడ్ టోపీలు, శానిటైజర్లు, ఇలా వసతి గృహాలకు అవసరమైన 23 రకాల వస్తువులను వసతి గృహాలకు అందజేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వసతి గృహాల్లో చదివే విద్యార్థుల బాగోగులను చూస్తే పూర్తి బాధ్యత వసతి గృహాల అధికారులదే అన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి శ్రీధర్‌జీ, కార్యాలయ సెక్షన్ క్లర్క్ సురేష్, వసతి గృహాల వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం..

**శ్రీరంగాపురం,ఆగష్టు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉదయం 10గంటలకు మం డల అధ్యక్షురాలు ఎంపీపీ ఆర్.గాయిత్రి పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో ఆ సుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ది కోసం పలు ప్రతిపాదనల గురించి చర్చించుకోవడం జరిగిందని ఆసుపత్రిలోని పలు సమస్యలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో పరిష్కరిస్తామని ఆమె తెలిపారు . ప్రభుత్వం నుంచి రూ.87,500 నిధులు స్థానిక పిహెచ్‌సి సెంటర్ కు రావడం జరిగిందని దానిని ఏయే అభివృద్ధి పనికి ఖర్చు చేయాలని సమావుశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

లో మాట్లాడారు. ప్రధానంగా మెడికల్ ఆఫీసర్స్‌కు సంబంధించిన ఫర్నిచర్, ఆసుపత్రిలో కంప్యూటర్ నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలని, ఎలక్ట్రికల్ కు సంబంధజంచిన విషయం గురించి ఇంటీరియర్ కు సంబంధించి కొన్ని వస్తువులు కొనుగోలు చేయాలని, డ్రగ్స్ స్టోర్ కు ర్యాకులు, బీరువాలు కొనుగోలు చేయాలని, ఆసుపత్రిలో నేమ్స్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, ఇతర సామాగ్రిని కొనుగోలు విషయమై చర్చించుకోవడం జరిగింది . అలాగే ఎవరైనా సరే దాతలు ఉంటే సామాగ్రి ఇప్పించుటకు ముందుకు రావాలని సమావేశంలో కోరారు . కార్యక్రమంలో డా.సృజన, జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, ఎంపీటీసీ లు గూడెం ఎల్లస్వామి, మేకల ఎల్లస్వామి యాదవ్, ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి సహదేవుడు, టీఆర్ఎస్ నాయకులు కురుమయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాములు యాదవ్, ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు .

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చండి..

**శ్రీరంగాపురం,ఆగష్టు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వాల్మీకి ఐక్యచరణ కమిటీ నిర్ణయం మేరకు గురువారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు . అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాఘ వేందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అలాగే మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డు మీద బైఠాయించి ధర్నా నిర్వహించారు . వనపర్తి జిల్లా ఐక్య వాల్మీకి పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి నరేష్ నాయుడు మాట్లాడుతూ మండలంలోని వాల్మీకుల చిరకాల కోరిక అ యిన వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, తెలంగాణ ఉద్యమకా రుడు నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తి బహిరంగ సభలో వాల్మీకు



తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న వాల్మీకి లు

లకు ఇచ్చిన మాటను నెరవేర్చుకోవాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు . వాల్మీకులకు ఇచ్చినటువంటి హామిని నెర వేర్చుకోకపోతే రేపు జరగబోయే ఎలక్షన్‌లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్తామని రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకులు ధర్నాలు రాస్తా రోకోలు బహిరంగ సబలు చేసి తగిన బుద్ది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి చెప్తామని రాష్ట్ర వాల్మీకి ఐక్యచరణ కమిటీ హెచ్చరికలు జారీ చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మెన్ జగన్నాథం నాయుడు, వార్డు మెంబర్ సంపత్ నాయుడు, నరేష్, వెంకటేష్ నాయుడు,ధర్మరాజు నాయుడు,ఈశ్వరయ్య, విష్ణు, తాటిపాముల వెంకటయ్య, మండల వాల్మీకులు పాల్గొన్నారు .

## తొలిమెట్టు -శిక్షణను క్షేత్ర స్థాయిలో అమలు పరచాలి:డీఈఓ రవీందర్

**జల్లాఘనపురం,ఆగష్టు04 ప్రభాతవార్త:**మండల పరిధిలోని సోలీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తొలిమెట్టు శిక్షణ కా ర్యాక్రమానికి డీఈఓ రవీందర్ హాజరై శిక్షణ పొందుతున్న ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆగష్టు 16 నుండి ఉపాధ్యాయులు తొలిమెట్టె కార్యక్రమంలో శిక్షన పొందిన అంశాలను క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు అన్ని విషయా లు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేపట్టాలన్నారు . విద్యార్థు లను తెలుగు,ఆంగ్లం,పరిసరాలవిజ్ఞానం, గణితం విషయాలలో ప రిజ్ఞానం పెంపొందించేవిధంగా ఉపాధ్యయులు కృషిచేయాలన్నారు . ఉపాధ్యా యులు విద్యార్థులకు ప్రశాంతమైన వాతారవణంలో విద్య ను అందించాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిందన్నారు.విద్యార్థులు తక్కువ ఉన్న పాఠశాలల నుండి ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న పాఠశాలలకు ఉపాధ్యయులను మార్పు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎంఈఓ ఉషారాణి, సోలీపూర్ జడ్పీహెచ్ఎస్ అజీమ్‌పాషా,సీఆర్పీలు రాములు, వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న డీఈఓ రవీందర్

## కోయిల్‌సాగర్‌లో 22.6 ఫీట్లకు చేరిన నీటిమట్టం

**దేవరకద్రరూరల్, ఆగష్టు04 ప్రభాతవార్త:**జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం గురువారం సాయంత్రం నాటికి 22.6ఫీట్లకు చేరింది. వర్షాలు కురుస్తుడటంతో జూరాల నుండి ప్రా జెక్టుకు నీటి సరఫరా నిలిపివేశారు. అయితే ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ వాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరు తుంది. దీంతో ప్రాజెక్టులో క్రమేపి నీటి స్థోమత పెరుగుతుంది. కోయి ల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 9.9 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టు లోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వ స్తుంది. ప్రాజెక్టును చూడటానికి పర్యాటకులు అధికసంఖ్యలో కోయిల్ సాగర్‌ను చూడటానికి వస్తున్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు వాల్మీకుల ధర్నా..

**అమరచింత,ఆగష్టు04 ప్రభాతవార్త:**ఆర్థికంగా, రాజకీయంగా వెనుక బడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చే ర్చాలని వాల్మీకి సం ఘం నాయకులు హర్ష వెంకటేష్ డి మాండ్ చేశారు. గు రువారం వాల్మీకుల ను ఎస్టీ జాబితాలో చేర్చాలని మండల



ధర్నా నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చి తహసిల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబి తాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని తక్షణమే కేంద్ర ప్రభు త్వం వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘం నాయకులు వెంకటయ్య, సహదేవుడు, డి.సురేష్, జలేంధర్, రఘు, నారీ, రాజు, రవి, టి.ం మేష్, ఆయా గ్రామాల వాల్మీకులు పాల్గొన్నారు .

## దోకూర్‌లో 75వ వజ్రోత్సవ స్వాతంత్ర్య వేడుకలు

**దేవరకద్రరూరల్, ఆగష్టు04 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం దోకూర్ ప్రభుత్వ ఉన్నత పా ఠశాలలో గురువారం 75వ వజ్రోత్సవ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. అం దులో భాగంగా ఈ వేడుకల సందర్భం గా గ్రామానికి చెంది న విధ్యాభిమా ని



రావుల తిరుపతిరెడ్డి ఆ పాఠశాలలో ఆట పరికరాల కొనుగోలుకు రూ. 12వేలు అందజేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కూడ ఆయన రూ.10 వేలను అందజేశారు. దీంతో పాఠశాలలలో వివిధ సామగ్రి కొనుగోలుకు ఆర్థిక సహకారం అందజేసిన విద్యాభి మాని రావుల తిరుపతిరెడ్డికి ఉపాధ్యాయులు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయకృష్ణ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేందర్,విద్యాకమిటీ చైర్మెన్ ఊషన్న,ఉపా ధ్యాయులు రవీందర్‌రెడ్డి,కృష్ణ, శ్యామ్‌మోహన్,చందన,శ్రీపాల్‌రెడ్డి, లచ్చయ్య,దమయంతి,ఆనంద్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపల్లిలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం

**దేవరకద్రరూరల్,ఆగష్టు04 ప్రభాతవార్త:**దేవరకద్ర మండలం లక్ష్మీప ల్లిలో గురువారం నె హ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో యూత్ క్లబ్ అభివృద్ధి కార్య క్రమాన్ని గ్రామ యు వభారత్ యూత్ స భ్యులతో నిర్వహిం



చారు.ఈసందర్భంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి75 వసంతా లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోది పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించా రు. ప్రతి ఇంటిమీద జాతీయ పతాకం ఎగురు వేయాలని యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర ఇంచార్జి బాల కృష్ణ,యువభారత్ సభ్యులు శ్రీను,శివ, అంజనేయులు, గణేశ్,రాజు, వెంకటేశ్,రంజిత్ పాల్గొన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో ప్రతి బడిలో భరతమాత

**మక్తల్,ఆగస్టు 4 ప్రభాతవార్త :** దేశానికి స్వతంత్రం సిద్ధించి 75 సం వత్సరాలు పూ ర్తయిన సందర్బంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సం ఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మక్తల్‌లో జరుగుతున్న వివిధ



పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో భరతమాత చిత్రప టానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. మండ లంలోని అన్ని పాఠశాలలకు భరతమాత చిత్రపటాలను అందించారు. స్థానిక తహసి ల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాణా ప్రతాప్‌సింగ్, మక్తల్ మండ ల ఉపకోశాధికారి శ్రీనివాసులుకు, భరతమాత చిత్రపటాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు భీమ్‌రెడ్డి, రవిందర్‌లు మాట్లాడుతూ ప్రతి బడిలో భరతమాత చిత్రపటాన్ని పెట్టాలనే సంకల్పంతో దాతల సహకారంతో చిత్రపటాలను సిద్దం చేయడం జరిగిందని ఆగస్టు 15లోపు మండలంలోని ప్రతి పాఠశాలకు భరతమాత చిత్రపటాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర సమర యోధుల త్యాగాల పునాదులపై స్వేచ్ఛ భారత నిర్మాణం జరిగిందని ఆ త్యాగమూర్తుల ఆదర్శాలను ముందు తరాలకు అందించాలని కోరా రు. అలాగే 13వ తేదీ నుండి 15 వరకు ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో సంఘ బాధ్యులు నర్సిరెడ్డి, వెంకట్‌రాములు, రాకేష్, జగదీష్, రవిందర్‌రెడ్డి, రామాంజనేయులు, శివజ్యోతి, శ్రీలత ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఆరోగ్య కరదీపికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ఆయుష్ విభాగం ఆధ్వర్యాన వైద్య విధానాలు, ఆరోగ్య పరిరక్షణ అంశాలతో రూపొందించిన కరదీపికను గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఆయుష్ వైద్య విధానాలు, ఆరోగ్య పరిరక్షణ గురించి ఈ కరదీపిలో చక్కగా వివరించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఆయుష్ విభాగం గురించి పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. ఆయుష్ వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ఆయుష్ వైద్యాధికారులు డా.సూర్యనాయక్, డా.ఇస్మాయిల్,డా. జహీరుద్దిన్, డా.హరినాయక్, డా.రాధిక, ఫార్మాసిస్టు దశరథం, మురళీకృష్ణ పాల్గొన్నారు.



## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**ఉట్కూర్,ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాకు వాల్మీకి ఐక్య కమిటి పిలుపు మేరకు ఉట్కూర్ వాల్మీకి మండల అధ్యక్షుడు నడిపి నరసింహులు, చిన్నపొర్ల సంజప్ప, నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు గల్లా నరసింహులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ముందు పార్టీలకతీతంగా వాల్మీకి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వాల్మీకి నాయకులు మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల్లో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నారని మన తెలంగాణ రాష్ట్రంలో కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలని లేని ఎడల ఉద్యమం ఇంకా తీవ్ర ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు మా పోరాటం ఆగదని సభాముఖంగా తెలియజేశారు. తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పెద్దపొర్ల సర్పంచ్ రవికుమార్, సంజప్ప, దొబ్బలి హనుమంతు, ఎల్. అంజప్ప, చంటి, అంజప్ప, ఎం. నరసింహులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం కెసిఆర్ హయాంలో గ్రామాలన్ని అభివృద్ధి

**-ఎంపిపి సుశీల రమేష్**

**రాజాపూర్,ఆగస్టు04 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హయాంలో తెలంగాణలోని గ్రామాలన్ని అభివృద్ధికి నోచుకుంటున్నాయని రాజాపూర్ ఎంపిపి సుశీల రమేష్ నాయక్ అన్నారు. ఈసందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రహ్లాదరావు ఇంటినుంచి గోపాల్‌రెడ్డి ఇంటి వరకు బ్యాంకు రోడ్డులో అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణానికి మూడు లక్షల 50 వేల రూపాయల ప్రొసీడింగ్ కాపీని మండల కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్ బేగ్‌కు అందజేసినట్లు తెలిపారు. ప్రతి పల్లె అభివృద్ధివైపు పయనించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని ఇందులో భాగంగానే గ్రామాల అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మిదేవి, రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి, నాయకులు రమేష్‌నాయక్, కృష్ణయ్య, పలువురు అధికారులు ఉన్నారు.



## పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టకరం..

**-అంగన్‌వాడి టీచర్ మౌనిక**

**లింగాల,ఆగస్టు 04 ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డలకు తల్లిపాలే శ్రేష్టకరమని ఎస్సీ కాలనీలోని మిని అంగన్‌వాడి టీచర్ మౌనిక అన్నారు. తల్లి పాల వారోత్స వాల్లో భాగంగా గురువారం గర్భిణీలకు, బాలింతలకు లింగాల మిని 2 అంగన్‌వాడి కేంద్రంలో అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి రోగాలు దరిచేరవని అన్నారు. తల్లులకు సరైన అవగాహన లేకపో వడం వల్ల ముర్రుపాలు బిడ్డకు తాపకపోవడంతో పిల్లలు త్వరగా వ్యాధి బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. బిడ్డలకు పాలు ఇవ్వడం వల్ల తల్లి రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చన్నారు. తల్లి పాలలో ఖనిజాలు, మాంసకృత్తులు, విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటాయని దాంతో పిల్లలకు ఆస్తమా, మలబద్ధకం రాకుండా ఉంటాయని ఆమె వివరించారు. బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లికి మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుందని ఆమె అన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలే మేలని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గుంపల్లి విద్యావతి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని సన్మానించిన బీఎస్పీ నాయకులు..

**శ్రీరంగాపురం,ఆగష్టు 04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగరాల గ్రామంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని సన్మానించిన బీఎస్పీ నాయకులు ఈ విద్యా సంవత్సరం 2021-22 సంవత్సరంలో శ్రీరంగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు (బైపీసీ గ్రూప్‌లో)909 సాధించిన నాగరాల 3వ సెంటర్ వాసులు కొమారి విష్ణు, కొమారి రాజమ్మ దంపతుల రెండవ కుమార్తె, కొమారి రూప ను మండల బహుజన సమాజ్ పార్టీ ఇంటింటికి బహుజన రాజ్యాధికార సంకల్ప సభ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది . కార్యక్రమంలో బహుజన రాజ్యాధికార సంకల్ప సభ ఇన్చార్జ్ గూడెం ఎల్లస్వామి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బహుజన రమేష్, మండల పార్టీ కన్వీనర్ డి.శ్రీనివాస్, మండల సెక్టార్ కార్యదర్శి సి.కురుమయ్య, మండల కన్వీనర్ నరసింహ, సోషల్ మీడియా కన్వీనర్ విష్ణు, బి.స్వామి, బి.రాజు, బి.బొక్కలయ్య, తదితరులు పాల్గొన్నారు .



## వాల్మీకులను ఎస్టీ జాబితాలో ధర్నా..

**కొత్తకోట,ఆగష్టు 04 ప్రభాతవార్త:** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి ప్రభుత్వం ఆదుకోవాలని వాల్మీకి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీచుపల్లి నాయుడు డిమాండ్ చేశారు . మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం కావడంతో మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ సమయంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తానంటూ హామి ఇచ్చి నేటి వరకు హామి నిలబెట్టకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని కోరారు . కార్యక్రమంలో వాల్మీకిసంఘం నాయకులు భీమన్న నాయుడు, రాజు నాయుడు, శంకర్ నాయుడు, బాలరాజు నాయుడు, గోకరయ్య నాయుడు, శ్రీనివాస్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు .



## సర్వీస్ రోడ్డు గుంతలో ఇరుక్కుపోయిన వాటర్ సప్లై ఆటో

**దేవరకద్ర,ఆగస్టు 04 ప్రభాతవార్త :** చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతున్న దేవరకద్ర సర్వీసు రోడ్డు నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగుతుండడంతో అంతరాష్ట్ర రహదారిపై బ్రిడ్జి వర్క్ పక్కనే ఉన్న సర్వీసు రోడ్డుపై వాహనాలు వెళ్తుంటాయి. ఆ సర్వీస్ రోడ్డు మొత్తం చినుకు పడితే చిత్తడి చిత్తడిగా మారి గుంతల మయంగా మారుతుంది. ఆ గుంతలోనే గురువారం ఉదయం వాటర్ సప్లై చేసే ఆటో ట్యాంకర్ గుంతలో ఇరుక్కుపోయింది. ఇది మన దేవరకద్ర రోడ్ల పరిస్థితి అని ప్రజలు అంటున్నారు. కావున ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డు వెంటనే వేయించి ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఆటోలు,క్యాబ్,జీపు డ్రైవర్లు యూనిఫాం దరించాలి

**మహబూబ్‌నగర్,అగస్టు,2,ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ సిఐ అశోక్ వాహన దారులను హెచ్చరించారు.గురువారం సాయంత్రం పట్టణంలో పలు ప్రాంతాలలో వాహనాల తనిఖీలను చేశారు.ఈ సందర్భంగా ప్రతి ఆటో,క్యాబ్,జీపులు నడిపే డ్రైవర్లు తప్పని సరిగా యూనిఫాంలు దరించాలని తెలిపారు.అదే విధంగా వాహనాలకు ముందు వెనకాల స్పష్టంగా రిజిస్ట్రేషన్ నంబర్లు కనిపించేలా ఉండాలని అన్నారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే డ్రైవర్లతో పాటుగా ఆటో అద్దెకు ఇచ్చిన యజమానిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఇటీవల ఏర్పాటు చేసిన డ్రైవర్ల సమావేశంలో జిల్లా ఎస్‌పి ఆర్. వెంకటేశ్వర్లు సూచించిన విషయాలను దృష్టిలో ఉంచుకుని పాసెంజర్ వాహనాలు నడిపించే డ్రైవర్లు క్రమ శిక్షణతో వృత్తిని నిర్వహించుకోవాలని సిఐ వివరించారు. ఈ సందర్భంగా డ్రైవర్లతో ట్రాఫిక్ నియమాలను పాటిస్తామని, సంఘ వ్యతిరేకులకు సహకరించమని, చట్ట పరిధిలో నడుచుకుంటామని దైవ సాక్షిగా ప్రామానం చేయించారు. ఈ కార్యాక్రమంలో ట్రాఫికన పోలీసులు పాల్గొన్నారు.



డ్రైవర్లతో ప్రమానం చేయిస్తున్న ట్రాఫిక్‌న సిఐ అశోక్

## 11వ రోజు ధర్నాలో విఆర్ఎల ర్యాలీ

**ఉట్కూర్,ఆగస్టు04 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండల కేంద్రంలో గురువారం విఆర్ఎలు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం జిఓను వెంటనే పేస్కేల్ ఇచ్చి ఆదుకోవాలని విఆర్ఎల సంఘాలు మండల అధ్యక్షుడు గుడికడి శ్రీని వాస్ ఆ సంఘం నాయకుడు భీమ్‌రావు, తిరుపతి, నారాయణపేట జిల్లా విఆర్ఎ జెఎసి ఎం. రాజప్ప డిమాండ్ చేశారు. గురు వారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉట్కూర్ తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ 2020లో అసెంబ్లీలో విఆర్ఎలకు జిఓను పేస్కేల్ చెల్లిస్తానని హామీ ఇచ్చి నేటివరకు ఇవ్వలేదని విఆర్ఎలు 11వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. 50 సంవత్సరాలు పైబడి ఉన్న విఆర్ఎలకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో విఆర్ఎలకు కెసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని విఆర్ఎలు రోడ్డుమీద ఉన్న కారణంగా మండలంలో ఆదాయం కులం ఓబిసి ఇతర పత్రాలు కుప్పలుగా ఉన్నాయి విఆర్ఎలను తొందరగా విధుల్లోకి తీసుకోవాలని వివిధ పార్టీ నాయకులు మద్దతు తెలుపుతూ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న సమస్యలు గుర్తు చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను ప్రభుత్వం ఒక నివేదికకు వస్తే మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఎలు వెంకటప్ప, ఆంజనేయులు, సురేష్, గోవింద్, కిష్టప్ప, ఆంజనేయులు, జరీనాబేగం, అరుంధతి, బానమ్మ పాల్గొన్నారు.



## తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కరం:ఎంపిపి సుశీల రమేష్

**రాజాపూర్,ఆగస్టు 04 ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డకు తల్లిపా లే ఎంతో శ్రేయస్కరమని రాజాపూర్ ఎంపిపి సుశీల రమేష్ నాయక్ అన్నారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్స వాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల పట్ల అంగన్‌వాడి కార్యకర్తలు మంచి శ్రద్ధ తీసుకుంటూ మంచి పోషకాలతో కూడిన సామాగ్రిని అందజేయడంతో పాటు ఆకుకూరలు, గుడ్లు ఎలాంటి ఆహారాలు తీసుకుంటే ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయని అంగన్‌వాడిలు తెలియజేస్తారని తెలిపారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు వీటిని సద్వినియోగం చేసుకుని మంచి ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేయాలని ఈసందర్భంగా ఆమె కోరారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎంపిపి సుశీల రమేష్, సర్పంచ్ బచ్చిరెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్‌బేగ్, టిఆర్ఎస్ నాయకులు కృష్ణయ్య, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఎంపిపి

## పోడుకై గిరిజన గోడు - ఛలో ప్రగతి భవన్

### -పోడు వ్యవసాయం, గిరిజన హక్కు ఆదివాసీ గిరిజనులపై ప్రభుత్వం దాష్టీకం

**మన్ననూరు,ఆగస్టు 04 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల సమస్యలను పరిష్కరించే సమయం లేనందున వారి వద్దకే రాష్ట్రంలో ఉన్న ఆదివాసి గిరిజన రైతులు, నాయకులు, మేధావులతో కలిసి ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవం రోజున ఛలో ప్రగతి భవన్ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని సేవాలాల్ సేన నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు రాజేష్ రాథోడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు వ్యవసాయం, గిరిజన ఆదివాసీల మీద రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. అన్యాయంగా మాపై దాష్టీకం ప్రదర్శిస్తున్నదని, గిరిజనులకు ఏ ప్రభుత్వం కూడా సెంటు భూమిని కూడా కొనుగోలు చేసి ఇచ్చిన దాఖలా లేదన్నారు. 2006 అటవి హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాల్సింది పోయి ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో పోడు గిరిజన రైతులపై, ఫారెస్టు సిబ్బంది అనేకసార్లు భూములను సాగు చేయవద్దని ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారిందని అన్నారు. అదేవిధంగా 2021 నవంబర్ 8 నుంచి డిసెంబర్ 31 దాకా భూమిహక్కు పత్రాల కోసం ప్రభుత్వం దరఖాస్తులు తీసుకున్నది. ఒకేసారి పరిష్కారం పేరిట పట్టాలు ఇస్తామని, రాష్ట్రమంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో ఒక సబ్ కమిటి వేశారు. ఇది జరిగి సంవత్సరం కావస్తున్నా పట్టాల ఊసే లేదు. రాష్ట్ర సర్కారు ఇప్పటికైనా పోడు సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, ఆభూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలకు వాటిపై సర్వ హక్కులు కల్పించాలని ఆగస్టు 9న తెలంగాణ వ్యాప్తంగా ఛలో ప్రగతి భవన్ కార్యక్రమం చేపడుతున్నామని కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా నుండి పోడు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా నాయకులు రాజేశ్ రాథోడ్, శ్రీనునాయక్, సీతారాం, కుమార్, గణపతి, రాంబాబు, భీముడు, జైరామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుదారులకు ఇచ్చే బియ్యంలో తూకంలో వ్యత్యాసం ఉంటే చర్యలు తీసుకుంటాం-అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్,ఆగస్టు 04 ప్రభాతవార్త :** రేషన్ కార్డుదారులకు సకాలంలో సరుకులు అందించాలని రేషన్ డీలర్లకు అదనపు కలెక్టర్ మోతిలాల్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు చౌకధర దుకాణాలను ఆయన అకస్మాత్తుగా వెళ్లి తనిఖీ చేశారు. గోదావరి నుంచి వచ్చిన బియ్యం బస్తాల తూకం సరిగా ఉందా లేదని అని పరిశీలించారు. రేషన్ దుకాణదారులు సకాలంలో ప్రజలకు బియ్యాన్ని అందజేయాలన్నారు. పలువురు కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. కొందరు రేషన్ డీలర్లు గోదాం నుండి బియ్యం సంచుల్లో తక్కువగా వస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అది వాస్తవం కాదని తెలిపారు. అలా చెప్పి వినియోగదారులకు ఇచ్చే బియ్యం తక్కువచేసి ఇస్తే చర్యలు తీసుకుంటామని దుకాణదారులను ఆయన హెచ్చరించారు. ప్రతి బస్తాలో 50 కేజీల బియ్యం ఉంటున్నాయన్నారు. పొరపాటున తక్కువ వచ్చిన దానికి సంబంధించిన అధికారులకు తెలియజేస్తే ఇస్తారని అన్నారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ బాలరాజ్ తదితరులు ఉన్నారు.


బియ్యం బస్తా తూకం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## కోట్ల వనజాత, వెంకటేశ్వరరెడ్డిలకు అవార్డు పట్ల హర్షం

**మహబూబ్‌నగర్,ఆగస్టు 04 ప్రభాతవార్త :** పాలమూరు జిల్లాకు చెందిన రచయితలు కోట్ల వనజాత, కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డిలకు సాహిత్య పురస్కారాలు లభించాయి. కోట్ల వనజాతకు అమృతలత అపురూప అవార్డు -2022, తెలంగాణ సారస్వత పరిషత్తు వారిచే కోట్ల వెంకటేశ్వరరెడ్డికి ఆచార్య పాకాల యశోదారెడ్డి స్మారక పురస్కారం లభించాయి. ఈనెల 8న సాయంత్రం 4 గం.లకు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కోట్ల వనజాతకు, తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు ఆడిటోరియంలో సోమవారం ఉదయం 10.30 గం.లకు కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డికి ఈ పురస్కారాలను అందజేస్తారు. కోట్ల వనజాతకు, కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డిలకు సాహిత్య పురస్కారాలు లభించడం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షుడు డా. భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామ పంచాయతీనిధులు ఏం చేశారో లెక్కచెప్పండి

### - సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు

**మల్దకల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మల్దకల్ గ్రామ పంచాయతీకి సంబంధించి ఇప్పటి వరకు వచ్చిన నిధులను గ్రామ పంచాయతీలో దేనికి ఖర్చు చేశారో తెలియజేయాలని సమాచార హక్కు చట్టం ద్వారా పంచాయతీ కార్యదర్శిని మల్దకల్ బీజేపీ నాయకులు కోరారు. మల్దకల్ మండల బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక నాయకురాలు అరుణ ఆదేశాల మేరకు మల్దకల్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు, గ్రామంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దామ వెంకటేష్, గోవిందు, రాజశేఖర్, తిమ్మప్ప, లక్ష్మినారాయణ, గోవిందు, రాముడు పాల్గొన్నారు.


సమాచార హక్కు చట్టం దరఖాస్తు అందజేస్తున్న దృశ్యం

## జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనిల్ ప్రకాష్

**నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు 4 ప్రభాతవార్త :** జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం గిరిజన సంక్షేమశాఖ అధికారిగా అనిల్ ప్రకాష్ అదనపు బాధ్యతలను స్వీకరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిగా పని చేస్తున్న అశోక్, గతంలో భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా నుండి డిప్యుటేషన్‌పై వచ్చి ఒక సంవత్సరం పూర్తయినందున తిరిగి తన సొంత జిల్లా భద్రాద్రి, కొత్తగూడెం, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారికి రిపోర్టు చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆపేశాలు జారీ చేయడంతో ఆయన తిరిగి తన పోస్టింగ్ స్థానమైన భద్రాద్రి కొత్తగూడానికి వెళ్లిపోయారు.



## వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చాలని ధర్నా..




**గోపాల్‌పేట,ఆగష్టు 04 ప్రభాతవార్త:** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకులు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పూర్వకాలం నుంచి వాల్మీకులకు కులవృత్తి లేక అభివృద్ధిలో వెనుకబడి ఉన్నామని పూరాతన కాలం నుండి సంచార జీవితాలు కొనసాగిస్తూ అడవులనే ఆసరాగ చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని ఇలాంటి వాల్మీకిలపై ప్రభుత్వం స్పందించి అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించి పార్లమెంట్‌కు పంపాలని ఈ సందర్భంగా వాల్మీకులు కోరారు. మండల వాల్మీకులు పాల్గొన్నారు . అనంతరం తహసిల్దార్ సునితకు వినతిపత్రం అందించారు .

## డా.అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేసిన వీఆర్ఏలు



**గోపాల్‌పేట,ఆగష్టు 04 ప్రభాతవార్త:** తమ సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ వీఆర్ఏలు చేపడుతున్న నిరవ ధిక సమ్మె 11వ రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర జేఏసీ ఆదేశానుసారం గురువారం డా. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్,సురేష్,కుమార్, శివారెడ్డి,బాలరాజు,శ్రీదేవి తదితరులు ఉన్నారు .

## మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం..

**శ్రీరంగాపురం,ఆగష్టు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో షిరిడిసాయి బాబ ఆశీస్సులతో అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వాహకులు శ్రీహరి రాజు నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావడం జరిగింది . ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి నెల మొదటి గురువారం రోజున అన్నదాన కార్యక్రమం 12 గంటల నుంచి ప్రారంభం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు . నిర్వాహకులు శ్రీహరి రాజు మాట్లాడుతూ శిరిడిసాయి బాబా భక్తులు గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు సహకరించాలని వచ్చే నెల నుంచి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన కోరారు .



## విఆర్ఎల సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**దేవరకద్ర,ఆగస్టు 04 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎల సమ స్యలపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలంటూ సమ్మె నిరాహార దీక్ష కొనసాగిస్తున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విఆర్ఎలందరు కలిసి తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చెన్నకేశవులు, వెంకటయ్య, వెంకటేష్, భాగ్య, కళ్యాణి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గోమాత అంత్యక్రియలు

**శ్రీరంగాపురం,ఆగష్టు 04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో గోమాతకు భజన భక్తాధులు అంత్యక్రియలు నిర్వహించారు . గ్రామంలోని దేవుడి గోమాత అనారోగ్యంతో మృతి చెందిందని ఈ గోమాత 15 గోవులకు జన్మనిచ్చిందని గోమాత ఆత్మకు శాంతి చేకూరాలని భజన భక్తులు, గ్రామ హిందువులు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు . గ్రామ సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ గోవు పవిత్ర జంతువని, సాక్షాత్తు శ్రీమహాలక్ష్మి స్వరూపమని భావించి గ్రామంలోని గోమాతను చక్కగా అలంకరించి, వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా హిందూ ధర్మం ప్రకారం పూజలు నిర్వహించి అంత్యక్రియలు చేయడం జరిగిందన్నారు . కార్యక్రమంలో గ్రామస్తులు ఆశ్వరయ్య, డీలర్ నాగరాజు, శ్రీనివాసులు, రాజేందర్, ఎల్లయ్య, తులసి నాయుడు, సురేష్, విరాట్, గ్రామ పూజారి శ్రీనివాసులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు .



వార్త ఎఫెక్ట్ కదిలిన యంత్రాంగం

## మక్తల్‌కు వచ్చి వివరాలు సేకరించిన ఆర్జెడి

**నారాయణపేట,ఆగస్టు 04 ప్రభాతవార్త :** మక్తల్ మండల కేంద్రంలో గత ఆగస్టు రెండో తేదీన అంగన్‌వాడి టీచర్లపై వేదింపులు అనే శీర్షికన వార్త కథనం ప్రచురించడం జరిగింది. వార్త కథనానికి స్పందించిన (ఆర్జెడి) రీజినల్ జాయింట్ డైరెక్టర్ మక్తల్ మండల పరిధిలో ఉన్న సిడిపిఒ కార్యాలయాన్ని తనిఖీ చేసి మండలంలో ఉండేటువంటి అంగన్‌వాడి టీచర్లను పిలిపించి వారితో అంగన్‌వాడి కేంద్రాల వివరాలు, పత్రికలలో వచ్చిన కథనాలను తెలుసుకున్నట్లు, అదేవిధంగా 14వ అంగన్‌వాడి సెంటర్ టీచర్ వివరణ తీసుకుని పూర్తి సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని, ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని అదేవిధంగా ఆరోపణలు వచ్చినటువంటి సిడిపిఒ, అదేవిధంగా అంగన్‌వాడి సూపర్‌వైజర్‌లపై ఆరోపణల వివరాలను సేకరించడం జరిగిందని ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని అన్నారు. వారి వెంట జాయింట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ప్రజ్వల, జిల్లా పిడి వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.



## పలు పార్టీలకు చెందిన నాయకులు టీఆర్ఎస్‌లో చేరిక...

**వెల్దండ, ఆగస్టు 04, ప్రభాతవార్త:**కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌ల సమక్షంలో రాచూర్ తాండకు చెందిన పలువురు కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్‌లు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతం కోసం గ్రామాల్లో అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అలీ, సర్పంచ్‌లు కుమార్, పత్యానాయక్, రవినాయక్, రాధకిషన్‌గౌడ్, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



## ఎంఈఓచే విజేతలకు బహుమతుల పంపిణీ..!!

**భూత్పూర్,ఆగస్టు4, ప్రభాతవార్త :** గత నెల 10న ఏకలవ్య జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్, బీసీ గురుకులాలు, కేజీబీవీ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు గత నెల 4న నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో దాదాపుగా 175మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో అత్యుత్తమంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు గురువారం మండల విద్యాధికారి నాగయ్య బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం శంకరాచార్యులు, సీఆర్‌పిలు ఠాగూర్, ఇక్రమ్, నాగేంద్ర,రవిచంచల తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుకోవాలి

**-మండల అధ్యక్షుడు బోయ బాలరాజు**

**ధన్వాడ,ఆగస్టు 04 ప్రభాతవార్త :** వాల్మీకి బోయలు గురువారం ఉదయం ధన్వాడ తహసిల్దార్ కార్యాలయం ముందు బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు బోయ బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు గురువారం తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయినా వాల్మీకి బోయల విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో నాటి ఉద్యమనేత, నేటి మన ముఖ్యమంత్రి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని తెలిపారు. కాని ఇప్పటివరకు చేర్చలేదని ఇప్పుడైనా మమ్ములను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ బాలరాజు, టౌన్ అధ్యక్షులు బోయ వెంకట్రాములు, నాగేష్, బి. భరత్‌కుమార్,జి. వెంకట్, బి. నర్సింలు, బి. బాలక్రిష్ణ, మండలంలోని అన్ని గ్రామాల వాల్మీకి బోయ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మంత్రి సింగిరెడ్డి..

**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 04 ప్రభాతవార్త:**వనపర్తి పట్టణంలోని పలు వివాహాలకు వెళ్లి నూతన వధూవరులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించారు . ప్రముఖ టీఆర్ఎస్ నాయకులు కొండ రవి ప్రకాష్ రెడ్డి, రోజా కుమార్తె సౌమ్య నిహంత్ రెడ్డి వివాహం, ఆల వినోద్ కుమార్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . ప్రముఖ సీపీఎం నాయకులు పుట్ట ఆంజనేయులు కుమార్తె నిశ్చితార్థానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు . కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, గోపాల్‌పేట జడ్పీటీసీ మంద భార్గవి, కోటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఖాదర్, నారమ్మ గారి కృష్ణారెడ్డి, ఆవుల రమేష్ గౌడ్. తదిరులు పాల్గొన్నారు .



## బీసీ బాలుర వసతి గృహ ఆకస్మిక తనిఖీ ..

**వనపర్తి టౌన్,ఆగస్టు 04 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని నాగవరం బీసీ బాలుర వసతి గృహాన్ని గురువారం జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు . విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించి రుచి చూసారు . విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన రుచికరమైన వేడివేడి భోజనం, త్రాగు నీరు అందించాలని అన్నారు . వసతి గృహం ఆవరణ చుట్టుప్రక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు . వసతి గృహానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు . వసతి గృహ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో హరితహారం మొక్కలు నాటి నీరు పోసి సంరక్షించాలని సూచించారు . విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వసతి గృహ సంక్షేమ అధికారిని కోరారు . కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఆంజనేయులు, నాలుగో తరగతి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## పేస్కేల్ అందించి వీఆర్ఎల జీవితాల్లో వెలుగులు నింపాలి...

**వంగూరు,ఆగస్టు04, ప్రభాతవార్త:**రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఎలకు ఇచ్చిన హామీ పేస్కేల్‌ను విడుదల చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని సీఐటీయూ జిల్లా నాయకులు శివరాములు డిమాండ్ చేశారు. గురువారం వంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం సమ్మె స్థలం నుంచి అంబేద్కర్ విగ్రహానికి ర్యాలీగా చేరుకొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శివరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఎలకు పేస్కేల్ జీవోను అమలు చేస్తున్నామని 2సార్లు హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఎలకు ఇచ్చిన హామీలను నేరవేర్చి వీఆర్ఎలకు ప్రమోషన్ కల్పించాలని ఆయన కోరారు. 11 రోజులుగా సమస్యల సాధన కోసం వీఆర్ఎలు చేస్తున్న సమ్మె ప్రభుత్వానికి కనిపించడం లేదా ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వీఆర్ఎలకు పేస్కేల్ జీవోను విడుదల చేసి అర్హత కలిగిన వీఆర్ఎలకు ప్రమోషన్లు కల్పించి 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగం, పెన్షన్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో వీఆర్ఎల మండల చైర్మన్ సిద్దయ్య, జనరల్ సెక్రటరి శ్రీనివాసులు, కోకన్వీనర్ రమేష్, వీఆర్ఎలు వెంకటేష్, రాము, జ్యోతి, రమేష్, శ్రీను, పార్వతమ్మ, గెల్వయ్య, రాము తదితరులు ఉన్నారు.

## ఆటో లారీ ఢీ... వ్యక్తి మృతి...

**మరొకరికి తీవ్ర గాయాలు**







**కల్వకుర్తి,ఆగస్టు04,ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం సంజాపూర్ గ్రామ సమీపంలో కల్వకుర్తి-నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై అర్ధరాత్రి సమయంలో ఆటోను లారీ ఢీకొట్టిన సంఘటనలో కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన తాడెం శివ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తాడెం శివ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుండేవాడని, తర్నికల్ నుంచి ఆటోలో పాల క్యాన్లు తీసుకొని వస్తుండగా మార్గ మధ్యలో జలీల్ అనే వ్యక్తి ఎక్కిన తర్వాత కల్వకుర్తి సమీపంలోకి రాగానే సంజాపూర్ సమీపంలో టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే తాడెం శివ మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంలో గాయపడిన జలీల్‌ను చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, తాడెం శివ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

**మృతుని కుటుంబానికి అండగా నిలుస్తా...**

అంబేద్కర్ నగర్‌కు చెందిన తాడెం శివ రోడ్డు ప్రమాదంలో తాడెం శివ మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని గురువారం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చి రూ.3వేల వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మబ్బు రామరాజు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# విఆర్‌ఎల సమస్యలపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి

**నాగర్‌కర్నూల్,ఆగస్టు 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ వ్యవస్థలో పని చేస్తున్న విఆర్‌ఎలకు 2020 సెప్టెంబర్ 12వ తేదీన ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారి సమస్యలపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం విఆర్‌ఎ జెఎసి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మంది విఆర్‌ఎలకు పేస్కేల్ అమలు చేస్తానని వారసులకు ఉద్యోగాలు ఇస్తానని, అర్హత కలిగిన విఆర్‌ఎలకు ప్రమోషన్లు కల్పిస్తానని మాట ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి 2020 సెప్టెంబర్ 12న అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి ఇరవై రెండు నెలలు కావస్తున్నా ఆ హామీని అమలు చేయకుండా విఆర్‌ఎల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆయన విమర్శించారు. రెవెన్యూ వ్యవస్థలో అతి తక్కువ వేతనంతో జీవిస్తున్నారని వీరంతా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ బలహీన వర్గాలకు ఎక్కువగా ఉన్నారని వీరంతా వెట్టిచాకిరి చేస్తున్నారని ఆయన అన్నారు. 22 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు అసెంబ్లీలో ప్రకటించి ఇరవై రెండు నెలలు కావస్తున్నా పేస్కేల్ ప్రకటించి ఆశపెట్టి వాటిని నెరవేర్చకుండా ప్రభుత్వం మోసగించిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని వారి 11 రోజుల నుండి విఆర్‌ఎలు నిరవధిక సమ్మె చేస్తున్నా ఏ మాత్రం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని అందుకే ఈ గుడ్డి ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని సమస్యలపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య, జిల్లా నాయకులు అశోక్, విఆర్‌ఎ జెఎసి జిల్లా కో కన్వీనర్ ఖాజాభాను, మండల జెఎసి అధ్యక్షులు నిరంజన్, బంగారయ్య, బాలస్వామి, జ్యోతి, కాసిం, కృష్ణయ్య, నాగయ్య, వెంకటయ్య, సుశీల, అలివేల తదితరులు పాల్గొన్నారు.



11వ రోజు విఆర్‌ఎల నిరసన దీక్షవాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చకుంటే తమ సత్తా చాటుతాం..

## ప్రతి వార్డును పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి- మున్సిపల్ చైర్మన్

**అయిజ, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పురపాలక సంఘం పరిధిలోని ప్రతి వార్డును పరిశుభ్రంగా తీర్చి దిద్దేందుకు కార్మికులు, ప్రజలు కృషిచేయాలని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. పరిసరాల పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు లన్వి ఉండకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. పాతబస్టాండ్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు రోడ్డు పక్కన ఉన్న టీస్టాల్, టిఫిన్ సెంటర్ల వార్డు షాపుల్లోని చెత్తను రోడ్డుపై పడేయకుండా ఒకటి రెండు చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకుని అందులో చెత్తను వేసుకుని మున్సిపాలిటీ ఆటోలు వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. దుర్గం నగర్ ఏరియాలో ఇల్ల పక్కన, రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు వేయడంతో జెసిబి ట్రాక్టర్‌తో తరలించారు, రోడ్డు వెంబడి కంపచెట్లు, పిచ్చి మొక్కలు జెసిబితో తీసివేయించారు. గత మూడు నాలుగు రోజుల నుండి తెలుగుపేట, కమతంపేట, మేకలపేట ఏరియాలో నీళ్ల అందించే మోటారు కాలిపోయి నీళ్ల లేని పరిస్థితి నెలకొని ఉందని స్థానిక మహిళలు చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్పందించిన చైర్మన్ నేటి సాయంత్రం లేదా రేపటి వరకు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చైర్మన్ వెంట టిఆర్ఎస్ నాయకులు తెలుగు ఆంజనేయులు, ఉప్పరి చందు, మాజీ కౌన్సిలర్ దేవర జయన్న, జ్యోతి, మురళి, మున్సిపల్ మేనేజర్ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఇంచార్జి శానిటరి ఇన్‌స్పెక్టర్ వీరేందర్, మున్సిపల్ బిల్ కలెక్టర్లు నాగరాజు, నరేష్, అడివన్న, ఆంజనేయులు, వీరేష్, జావాన్లు సురేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్యక్రమాలు చేయిస్తున్న దృశ్యం

## ఎస్టీ జాబితాలో చేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తాం

**పాన్‌గల్,ఆగస్టు 04 ప్రభాతవార్త:** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని వాల్మీకి బోయల సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్ర నాయకులు కొంకల వెంకటరమణ అన్నారు . వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఆర్థిక, విద్య, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన తమను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సూచించారు . 2017 సంవత్సరంలో ప్రభుత్వం డా.చల్లప్ప కమిషన్ వేసి తమ డిమాండ్లపై అధ్యయనం చేయడం జరిగిందని, 100% వాల్మీకి బోయలను ఎస్టీ జాబతాలో చేర్చాలని అధ్యయనంలో తేలినప్పటికీ చెల్లప్ప కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం పక్కన పెట్టడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు . అంతకుముందు వాల్మీకి బోయ సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్ర నాయకులు గొంది వెంకటరమణ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా కొనసాగిన డీకే అరుణ నాడు తమ డిమాండ్ పై నోరుమెదపని ఆమె ఇప్పుడు ప్రభుత్వాన్ని తప్పుపట్టడం హాస్యాస్పదమన్నారు . రాజకీయాల కోసం వాల్మీకి బోయలను వాడుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు . అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కు వాల్మీకి బోయ సంఘాల నాయకులు అందజేశారు . కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, వాల్మీకి బోయ సంఘాల నాయకులు ఉమ్మల రాములు, తిరుపతి నాయుడు, వెంకటయ్య నాయుడు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు .



ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకి బోయ సంఘాల నాయకులు

## భారీ వర్షం.. నీట మునిగిన పంటలు..

**మానవపాడు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో మధ్యాహ్నం గంటపాటు ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. మానవపాడు మండలంలో కురిసిన వర్షానికి పత్తి, మిరపత, కంది పంటపొలాల్లో నీరు ప్రవహించి తీవ్ర నష్టం కలిగించింది. పంట పొలాలు కోతకు గురయ్యాయి. మరికొన్నిచోట్ల లోతట్టు ఉన్న ప్రాంతాల్లోని పంట పొలాలు పూర్తిగా నీట మునిగిపోయి రైతులకు అపార నష్టాన్ని తెచ్చిపెట్టాయి. గత మూడు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని రైతులు వాపోయారు. వర్షం ఇదే స్థాయిలో ఇంకా మూడు రోజులు కురిస్తే పంట పొలాలు పూర్తిగా చేతికి రాకుండా పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



నీట మునిగిన పంట పొలాలు

**చెరువును తలపిస్తున్న పాఠశాల..**

మండల కేంద్రంలో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గంటపాటు కురిసిన భారీ వర్షానికి ఎక్కడ చూసినా వర్షంపు నీరు నిలిచిపోయింది. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణ చెరువును తలపించేవిధంగా మారింది. దీంతో చేసేది లేక విద్యార్థులను వర్షం తగ్గు ముఖం పట్టిన వెంటనే ఇళ్లకు పంపించారు. చిన్నపాటి వర్షానికే పాఠశాల ఆవరణ మొత్తం నీరుచేరి చెరువును తలపిస్తుందని, ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వాపోయారు.

## ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ వాల్మీకిల ధర్నా..

**ఉండవెల్లి,ఆగస్టు4, ప్రభాతవార్త:**వాల్మీకి బోయలను ఎసీట జాబితాలో చేర్చాలంటూ గురువారం ఉండవెల్లి, అలంపూర్ మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా వాల్మీకి బోయల విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్లో ఎలాంటి మారనఉప చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రాష్ట్రానికి ఒక తీరు, రాష్ట్రంలో ప్రాంతానికి ఒకతీరు వివిధ జాబితాలో ఎస్సీ, ఎస్టీ, డిఎన్టి, బిసి రిజర్వేషన్ల కింద పరిగణించి కులవృత్తి లేని వాల్మీకి బోయలను అభివృద్ధికి ఆమడ దూరంలో పాలకులు నెట్టేశారని మండిపడ్డారు. సీఎం కెసిఆర్ 2007వనపర్తి బహిరంగ సభలో మొదటి సారిగా వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతానన్నారన్నారు. తర్వాత గద్వాల బహబూబ్‌నగర్ ప్రాంతాల్లో ప్రకటించారు కాని నేటి వరకు ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కులవృత్తులు లేని వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య వాల్మీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉండవెల్లి అయ్యన్న, తిరుమల నాయుడు, వాల్మీకి రాముడు, వాల్మీకి నాయకులు బైరాపురం రమణ, తిరుపతి నాయుడు, శివనారాయణ నాయుడు, కంచుపాడు శంకర్, గోకారి, శివన్న, మండ్ల శ్రీను, ఆయా గ్రామాల వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.



గట్టులో నిరసన వ్యక్తం చేస్తున్న వాల్మీకి బోయలు

**గట్టులో..**వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద వాల్మీకిలు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వాల్మీకి కులస్థులు తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు జడ్పిటిసి బాసు శ్యామల, హనుమంతు పాల్గొన్నారు.

**గద్వాల టౌన్:** జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ తహశీల్దార్ కార్యాలయం ముందు వాల్మీకీలు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. తమ డిమాండ్‌ను పరిష్కరించే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయలు పాల్గొన్నారు.

**ధరూరు..** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాటం చేస్తామని, తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించాలంటూ గురువారం తహశీల్దార్ కార్యాలయంలో వాల్మీకి బోయలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు తిమ్మప్ప, నారాయణరెడ్డి, వెంకటేష్‌నాయుడు,ఆంజనేయులు, పర్చర్ల వెంకటేష్, సూరి, సంజీవులు, రాజు, హనుమంతు, మన్నాపురం ఆంజనేయులు, రమేష్, కోతులగిద్ద రంగస్వామి, ధరూరు ఈశ్వర్, వివిధ గ్రామాల వాల్మీకి బోయలు పాల్గొన్నారు.

**కెటిదొడ్డి :** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపాలని కెటిదొడ్డి మండల తహశీల్దార్‌కు వాల్మీకి బోయలు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి రామకృష్ణ నాయుడు, నందిని సర్పంచ్ చిన్న భీమరాయుడు, సోంపురం సర్పంచ్ తిక్కన్న, పాతపాలెం సర్పంచ్ సూర్యప్రకాష్, మల్దకల్ ఎంపిటిసి తిమ్మప్ప, చింతల కుంట గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తాయప్ప, మైలగడ్డ శేఖర్, వెంకటన్న, వీరన్న, వినోద్ పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు బాలుడు మృతి

**గద్వాల క్రైం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**గద్వాల మండల పరిధిలోని బస్రాచెర్వుకు చెందిన శ్రీధర్ (14) గురువారం మధ్యాహ్నం వ్యవసాయ పొలం వద్ద ఉండగా వర్షం కురుస్తుండడంతో చెట్టు కింద చిల్చుని ఉన్నాడు. ఉరుములతో కూడిన పిడుగు ఒక్కసారిగా చెట్టుపై పడడంతో శ్రీధర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా బాలు డు అనంతాపురం జడ్పిహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ రోజు పాఠశాలకు వెళ్లకపోవడంతో తమ వ్యవసాయ పొలానికి వెళ్లినట్లు పేర్కొన్నారు.

**రోడ్డు దాటుతుండగా వృద్ధురాలు మృతి..**ఇటిక్యాల మండల పరిధిలోని బీచుపల్లి స్టేజి దగ్గర రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొని కొండపేట గ్రామానికి చెందిన భువనమ్మ(52) అక్కడికక్కడే మృతి చెందింది.

## నూతన కలెక్టరేట్ భవనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**గద్వాల, ఆగస్టు 4, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో నిర్మాణమవుతున్న నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితోపాటు కలెక్టర్ శ్రీహర్ష సందర్శించి భవన నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అన్ని వసతులతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి విజయ్, జడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## జూరాలకు మళ్లీ పెరిగిన వరద ఉధృతి

**ధరూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రియదర్శిని జూరాల జలాశయానికి వరద ఉధృతి మళ్లీ పెరిగింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ జూరాల వద్ద పరవళ్లు తొక్కుతుంది. గురువారం సాయంత్రానికి జూరాల జలాశయం 10 గేట్లు ఎత్తారు. జూరాలకు 81,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా.. పది గేట్ల ద్వారా 40,670 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఎడమ కాల్వకు 1060 క్యూసెక్కులు, కుడి కాల్వకు 536 క్యూసెక్కులు, సమాంతర కాల్వకు 900 క్యూసెక్కులు, భీమ1కు 650 క్యూసెక్కులు, భీమ 2కు 750 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా 8.591 టీఎంసీల నీరు నిల్వ ఉన్నాయి. మొత్తం ప్రాజెక్టు నుడి 85,233 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## పిడుగుపాటుకు ఒకరు మృతి మరొకరికి గాయాలు

**మల్దకల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మల్దకల్ మండల పరిధిలోని పావనంపల్లి గ్రామానికి చెందిన రైతు రవి పొలం పనులు చేస్తుండగా గురువారం మధ్యాహ్నం పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడే ఉన్న భార్యకు తీవ్ర గాయాలు కాగా రైతుకు చెందిన రెండు ఎద్దులు కూడా మృతి చెందాయి.

## మొహర్రం పండుగకు విరాళం..

**వెల్దండ, ఆగస్టు 04, ప్రభాతవార్త:**వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో మొహర్రం పండుగ పీర్ల ఏర్పాటు కోసం గురువారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ అందించారు. మొహమ్మద్‌అలీ, వెంకటయ్య, ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణతో పాటు తదితరులు ఉన్నారు.

## నల్లా కనెక్షన్ పనుల పరిశీలన

**కల్వకుర్తి,ఆగస్టు04,ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపాలిటిలోని 17వ వార్డులో మిషన్ భగీరథ ద్వారా ఇస్తున్న నల్లా కనెక్షన్ పనులు కొనసాగుతున్నాయి. గురువారం కౌన్సిలర్ ఏజాస్ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి అందిస్తున్న నల్లా కనెక్షన్లను పరిశీలించారు. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు అందించి తాగునీటి అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ అందించాలని సిబ్బందికి సూచించారు.

## 510 కిలోల బెల్లం పట్టివేత...

**వంగూరు,ఆగస్టు04,ప్రభాతవార్త:**వంగూరు మండలం తిరుమలగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠదామంలో 510 కిలోల నాటుసారా తయారీకి మూలమైన నల్లబెల్లం ఉందన్న సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ సీఐ దీలిప్‌రెడ్డి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**కెటిదొడ్డి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్దిదారులకు సంబంధించిన సీఎం సహాయనిధి చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గురువారం తమ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. లక్ష్మికాంత్‌రెడ్డి, నర్సింహులు, శ్రీణివాసులుకు చికిత్స నిమిత్తం మొత్తం రూ.2.23లక్షలు మంజూరి కాగా ఇందుకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా కెటిదొడ్డి మండలంలోని పాగుంట గ్రామానికి సంబంధించి లక్ష్యాణలక్ష్మీ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కెటిదొడ్డి జడ్పిటిసి రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు హనుమంతు, పార్టీ సీనియర్ నాయకుడు యుగంధర్, నవీన్, గోపాలరెడ్డి, వెంకటేష్, ఆర్ వీరన్న, కెటిదొడ్డి ఎంఆర్ఐ నాగేష్ పాల్గొన్నారు.

**ధరూరు..** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధరూరు మండల పరిధిలోని దోర్నాల గ్రామానికిచెందిన లబ్దిదారుడు నర్సింహు లుకు చికిత్స నిమిత్తం రూ.1లక్ష మంజూరి కాగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందుకు సంబంధించిన చెక్కును గురువారం అందజేశా రు. ఆపద సమయాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సీఎం సహాయనిధి ఎంతో సహకరిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంపిపి విజయ్, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, నాయకులు యుగంధర్‌గౌడు, భగీరథవంశీ తదితరులు పాల్గొన్నారు.

## పాదాచాచరులపైకి దూసుకెల్లిన లారీ

**ముగ్గురికి తీవ్ర గాయాలు**

**కొస్గి, ఆగస్టు, 4, ప్రభాతవార్త:**రోడ్డు పక్కల నుంచి వెళ్లుతున్న వ్యక్తులపై నుంచి లారీ దూసుకెళ్లిన దుర్ఘటన కొస్గి మండలంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలీల ఉన్నాయి.పెళ్లికి వెళ్లి తిరిగి మాసాయపల్లికి కాలి నడకన వెళ్లుతున్న సందర్భంలో అదే దారిలో వస్తున్న కంటైనర్ లారీ ముగ్గురు వ్యక్తులను డీకొట్టింది.ఈ సంఘటనలో కర్రె చిన్న కిష్టయ్య,బోడ చిన్నయ్య, ఆశప్పలకు తీవ్ర గాయాలైయ్యాయి.వీరిలో కర్రె కిష్టయ్య పరిస్థితి విషమంగా ఉందని వారు తెలిపారు.బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.